ధర్మారాన్ని మండలంగా ప్రకటించాలి

కోనరావుపేట, నవంబర్ 19: మండలంలోని ధర్మారం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. వేములవాడలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించి ధర్మారం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలన్నారు. జిల్లాలో పెద్ద మండలాల్లో ఒకటిగా ఉన్న కోనరావుపేటకు 28 పంచాయతీలు ఉన్నాయన్నారు. జనాభా ప్రాతిపదికన 14 పంచాయతీలకు ఒక మండలాన్ని కేటాయించాలని కోరారు. ధర్మారం మండల కేంద్రమైతే అన్ని గ్రామాలకు పాలన సౌలభ్యం ఏర్పడుతుందని తెలిపారు. ఇదివరకే పలు గ్రామాల సర్పంచ్‌లు తీర్మానం అందించారన్నారు. తప్పకుండా ధర్మారంను మండలంగా ప్రకటించాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ రంగు కళావతి, W/o అంజయ్య, R/o. గొర్రెగుండం గ్రామం, మల్యాల మండలం, కరీంనగర్ జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, వీటి యొక్క ప్లాటు నెంబరులు. 41A మరియు 42A, దీని యొక్క విస్తీర్ణం: 239.50 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరులు 412/A మరియు 412/B, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తన భాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-11-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ సందెల శ్రీనివాస్, S/o లచ్చయ్య, R/o. హనుమాజిపేట గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 151.25 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 109A/2/1/1/1/1/1/1/1, తిప్పాపూరం గ్రామం, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-11-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పులి శివ కుమార్ గౌడ్, S/o మల్లయ్య, R/o. తులసినగర్, సనత్‌నగర్, హైదరాబాద్ మరియు రంగు శ్రీకాంత్, S/o. భూమయ్య, R/o. వట్టెమ్ల గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెంబరు 16, దీని యొక్క విస్తీర్ణం: 150.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 410/h/b, జగిత్యాల రోడ్డు, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-11-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ మారంపెల్లి రాజు, S/o పోశయ్య, R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఇల్లు (H.No. 8-51/7/1A) యొక్క స్థలం, విస్తీర్ణం: 344 చ.గజాలు, రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-11-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ జినుక కమల, W/o శాంతి ప్రసాద్, R/o. మర్రిమడ్ల గ్రామం, కొనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 1210.00 చ.గజాలు, మర్రిమడ్ల గ్రామం, కొనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-11-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

విలీన పల్లెలకు విముక్తి ఎప్పుడో ?

- బాండ్ పేపర్ చెల్లు బాటయ్యేనా?

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : మున్సిపాల్టీలో విలీనం చేసిన గ్రామాలు తిరిగి పంచాయతీలుగా మారుతాయా? ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరుతాయా? ఆ పార్టీ నేతలు రాసిచ్చిన బాండ్ పేపర్లు చెల్లుబాటు అవుతాయా? వేములవాడకు వస్తున్న సీఎం ప్రకటిస్తారా లేదా ? అన్న సందేహాలు పల్లె ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీఎం పర్యటన ఆయా గ్రామాల్లో ఉత్కంఠకు గురి చేస్తున్నది.

లక్ష జనాభా ఉంటే ద్వితీయ శ్రేణి మున్సిపాల్టీలో చేరి కేంద్ర నిధులతో పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని భావించారు. 80వేల పైచిలుకున్న జనాభాకు లక్షకు పెంచాలన్న ఉద్దేశ్యంతో శివారులోని పెద్దూరు, సర్దాపూర్, జగ్గారావుపల్లె, చిన్నబోనాల, పెద్దబోనాల, రగుడు, చంద్రంపేట ఏడు గ్రామాలను 2018లో సిరిసిల్ల మున్సిపాల్టీలో కలిపారు. వేములవాడ మున్సిపాల్టీలో 5 గ్రామాలు తిప్పాపూర్, నాంపల్లి, కోనాయపల్లె, శాత్రాజుపల్లె, అయ్యోరుపల్లె గ్రామాలను విలీనం చేశారు. రెండు మున్సిపాల్టీలో మొత్తం పన్నెండు పల్లెలను విలీనం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాలేదు. అభివృద్ధి జరుగలేదు. వార్డుల సంఖ్య పెరిగింది. సిరిసిల్ల మున్సిపాల్టీలో 33 ఉన్న వార్డులు 39కి, వేములవాడలో 23 ఉన్న వార్డులు 28కి పెరిగాయే తప్ప అభివృద్ధి జరగలేదు.

పల్లె ప్రజలకు పన్నుల మోత తప్పలేదు. నల్ల బిల్లులు, ఆస్తి పన్నులు, ఇల్లు కట్టుకోవాలంటే పన్నులు తడిసి మోపడయ్యాయి. పైగా ఉపాధి హామీ పనులు బంద్ కావడంతో పల్లె ప్రజలకు ఉపాధి లేకుండా పోయింది. అభివృద్ధి పట్టణాలకే పరిమితి అయ్యింది. సమస్యలు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. పారిశుద్ధ్యం పడకేసింది. దీంతో మాకొద్దు బాబోయ్ మున్సిపాల్టీ అంటూ గ్రామస్తులు తిరగబడ్డారు. పల్లె కొచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీశారు. తమ పల్లెలకు పంచాయతీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ

మాకొద్దు మున్సిపాల్టీ, మాపంచాయతీ మాగావాలంటూ నిరసన తెలుపుతున్న చిన్నబోనాల ప్రజలు (ఫైల్)

విలీన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాలు చేశారు. 2023 నవంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో విలీన గ్రామాలను తిరిగి పంచాయతీలుగా చేయాలని సిరిసిల్ల మున్సిపాల్టీ పాలకవర్గం తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి శాసన సభ్యుడిగా పోటీ చేసిన కేకే మహేందర్‌రెడ్డి బాండ్ పేపర్ మీద రాసి ప్రజలకు హామీ ఇచ్చారు. సిరిసిల్లలో ఏడు గ్రామాల ప్రజలు పంచాయతీలుగా హోదా కల్పించాలని డిమాండ్ చేయగా, వేములవాడలో అయ్యోరుపల్లె గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. వారికి ఎన్నికల ముందు ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

సీఎం రాకతో హోదా వచ్చేనా?

విలీన గ్రామాలన్నీ యథావిధిగా పంచాయతీలు అవుతాయంటూ వాట్సాప్‌లో విస్తృత ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా వాట్సాప్‌లో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో విలీన పల్లెలు తమ ఆకాంక్ష నెరవేరుతుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నందున తొందరగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలె

సిరిసిల్ల ఎమ్మెల్యేగా పోటీ చేసిన కేకే మహేందర్‌రెడ్డి ఎన్నికల్లో పంచాయతీల హోదా వచ్చేలా కృషి చేస్తానని బాండ్ పేపర్ మీద రాసిచ్చిండు. ఓడిపోయిన తర్వాత కూడా ప్రెస్‌మీట్ పెట్టి విలీన గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని, అధికారంలో కాంగ్రెస్ పార్టీ వచ్చినందున తప్పకుండా చేస్తానని మాట ఇచ్చిండు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. నేడు సీఎం రేవంత్‌రెడ్డి నోట ప్రకటించేలా చూడాలి. తమ డిమాండ్లను అన్ని పార్టీలు అంగీకరించి మద్దతు తెలిపాయి. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో మా గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలి.

-సలేంద్రి, బాలరాజు, విలీన గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు (పెద్దూరు)

పంచాయతీ హోదా కల్పించాలి

మున్సిపాల్టీలో విలీనం చేసిన తమ గ్రామాలను తిరిగి పంచాయతీ హోదా కల్పించే వరకు పోరాటం చేస్తాం. కాంగ్రెస్ నేతలు మాట ఇచ్చిన ప్రకారం నేడు వేములాడకు వస్తున్న సీఎం నోటి నుంచి చెప్పించాలి. లేని పక్షంలో వచ్చే మున్సిపల్ ఎన్నికలను బహిష్కరిస్తాం. గ్రామంలో వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులకు సహాయ నిరాకరణ చేస్తాం. తమ సమస్య పరిష్కరించే వరకు పోరాటం ఉధ్రుతం చేస్తాం. మున్సిపాల్టీ వద్దని చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాలు సంఘీభావం తెలిపాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలి.

-వంగ అనిల్, రగుడు ఐక్యవేదిక నాయకుడు

సీఎం పర్యటనను అడ్డుకుంటాం

- ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ.5.04 లక్షలివ్వాలి
- మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి

నందికమాన్ వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ రూరల్, నవంబర్ 19 : ప్రతి మిడ్‌మానేరు నిర్వాసిత కుటుంబానికి రూ.5.04 లక్షలివ్వాలని, లేకపోతే సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ పర్యటనను అడ్డుకుంటామని వేములవాడ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడ మండలం మారుపాక నందికమాన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి మాట్లాడుతూ, ఇల్లు కట్టుకున్న నిర్వాసితులకు రూ.5.04 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మిడ్‌మానేరు నిర్వాసితులు చాలా నష్టపోయారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాసితుల ఖాతాలో డబ్బులను జమ చేయాలన్నారు. నిర్వాసితులను నమ్మించి ఇప్పుడు గెలిచాక కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు పెడుతున్నదన్నారు. వేములవాడ పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మిడ్‌మానేరు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ 5.04 లక్షలు ఇవ్వకుంటే సీఎం పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, మాజీ సర్పంచ్ వెంకటరమణారావు, బీఆర్ఎస్ నాయకులు భూమల్ల లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీధర్, శ్రీనివాస సందీప్‌రెడ్డి, బాలరాజు, హరికృష్ణ, అభిమన్యు, సతీశ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలులో రేవంత్ రెడ్డి మోసం

- బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 19: చార్ సౌ బీస్ హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి ఒక్క హామీ అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నిలక ప్రచారంలో అనేక మాటలు చెప్పిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాకు వస్తున్న రేవంత్‌రెడ్డి జిల్లాకు ఏం చేశాడో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేస్తామని ప్రకటించాలని సవాల్ చేశారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. యువతులకు స్కూటీలు ఇస్తామన్నారు, రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు.. ఇలా అనేక మాయమాటలు చెప్పారన్నారు. జిల్లా పర్యటనలో ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మట్టే శ్రీనివాస్, అనిల్ గౌడ్, వెలువల శ్రీనివాస్, శ్రీకాంత్, నవీన్, సాయి, అరవింద్, తదితరులున్నారు.

'కేసీఆర్ మొక్కకాదు మహా వృక్షం'

ముస్తాబాద్, నవంబర్ 19 : కేసీఆర్ మొక్క కాదు.. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చల్లని నీడనిచ్చే మహావృక్షమని బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవిగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌లో కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయని, ఆ పథకాలు ఇక్కడి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా హామీలు నెరవేర్చలేదన్నారు. నేడు వేములవాడకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న వారి సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్పులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పటికప్పుడు నిలదీస్తుంటే, పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎల్లమ్మ సిద్ధోగంలో పాల్గొన్న 'చల్మెడ'

మల్లారంలో జరిగిన ఎల్లమ్మ సిద్ధోగంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ రూరల్, నవంబర్ 19 : వేములవాడ రూరల్ మండలం మల్లారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ సిద్ధోగంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఎల్లమ్మ సిద్ధోగం సందర్భంగా గౌడ కులస్తులు బోనాలు సమర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, చందుర్తి మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు గడ్డం హన్మండ్లు, ఏనుగు మనోహర్‌రెడ్డి, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, దశగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం చెక్కుల అందజేత

బాధితులకు పరిహారం చెక్కులు అందజేస్తున్న చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్ రవీందర్ రెడ్డి

ఇల్లంతకుంట, నవంబర్ 19 : మండల కేంద్రంతో పాటు అనంతగిరి గ్రామానికి చెందిన రైతులు కొద్దినెలల క్రితం విద్యుత్ షాక్‌కు గురై మరణించగా మంగళవారం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బాధితులకు పరిహారం చెక్కును అందజేశారు. మండల కేంద్రానికి చెందిన రంగు రమేశ్ విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబానికి రూ.5 లక్షలు, మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన ఒగ్గరి మహేశ్ విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాసులు, ఏఈ నగేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బద్దిపోచమ్మ బోనాలు

బోనం నెత్తిన పెట్టుకుని క్యూలో నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 19 : వేములవాడ రాజన్న అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. భక్తులు నెత్తినబోనంతో క్యూ లో వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి కల్లుపోసి, సారెపెట్టి, పట్నాలు వేసుకున్నారు.

రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ దర్శించుకున్నారు. రాజన్నకు కోడెమొక్కు తీర్చుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఈవో వినోద్‌రెడ్డి వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట కొండగట్టు ఆలయ ఈవో రామకృష్ణ, రాజన్న ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అశోక్, వరి నర్సయ్య తదితరులున్నారు.

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

వేములవాడ, నవంబర్ 19: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా బందోబస్తు విధులను అప్రమత్తంగా నిర్వర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు సిబ్బందికి సూచించారు. బుధవారం వేములవాడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో బందోబస్తులో పాల్గొననున్న పోలీసు సిబ్బందికి మంగళవారం వేములవాడ పట్టణం పోలీస్ స్టేషన్ ఆవరణలో దిశానిర్దేశం చేశారు. 1100 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. కాగా, సీఎం సభా స్థలాన్ని మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించారు.

సీఎం గారూ పెండింగ్ పనులు పూర్తి చేయండి

- మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

వేములవాడ, నవంబర్ 19: సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పరిధిలో గత ప్రభుత్వం చేపట్టిన పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచందర్ డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధికి, వేములవాడలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పట్టణ శాఖ ప్రజల పక్షాన ఘనంగా స్వాగతం పలుకుతామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులున్నింటినీ కొనసాగించి పూర్తి చేయాలన్నారు. జగిత్యాల బస్టాండ్‌లో సమీపంలోనే దాదాపు 20 ఎకరాల స్థలంలో తెలంగాణలోనే అతిపెద్ద నూతన బస్టాండ్ నిర్మాణానికి గెజిట్ ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. నిర్వాసితులతో మాట్లాడి ఒప్పించి నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని, ఏదైనా కారణాలతో బస్టాండ్ నిర్మించలేకపోతే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో 2015-16 సంవత్సరంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో రూ.6కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించి పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టి 20 కోట్ల పనుల ప్రతిపాదన చేసి అందులో దాదాపు 90శాతం పనులు మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులకు కాంట్రాక్టర్లు రావడంలేదని, వారికి సంవత్సర కాలంగా బిల్లులు రావడంలేదని కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని తెలిపారు. దీనివల్ల చాలా కాలనీలో డ్రైనేజీలు, సీసీరోడ్లు, తదితర అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాలని సీఎంను కోరారు. కొత్తపల్లి టూ మనోహరాబాద్ రైల్వేలైన్‌లో భాగంగా భూ సేకరణ చేసి నాంపల్లి నుంచి శాత్రాజ్‌పల్లి వరకు భూసేకరణ జరగలేదని, వాటికి సంబంధించిన డబ్బులు కలెక్టర్ ఖాతాలో రూ.72కోట్లు జమ చేయడం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, బీఆర్ఎస్ నాయకులు

జరిగిందని, రైతులకు ఇప్పటివరకు దానిపై ప్రస్తుత ప్రభుత్వం నుంచి స్పష్టత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేములవాడ కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి రోడ్డు వరకు రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ వేములవాడకు వచ్చిన సందర్భంలో మున్సిపల్‌కు కోటి రూపాయలు, గ్రామ అభివృద్ధికి పది లక్షలు, మండల అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు క